RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :357 సోమవారం 24 ఆగస్టు 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

# భారాస సమరభేరి: కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడుస్తున్నా.. హామీలు నెరవేర్చకుండా ప్రజలను దగా చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు సెప్టెంబరు 2 నుంచి వారం రోజుల పాటు భారాస రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కేటీఆర్ ఆదివారం పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతి పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఆయా వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల తాలూకు బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి
. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతినెలా ఇస్తామన్న ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకుపోయిందో ఈ బాకీ కార్డుల ద్వారా గుర్తు చేయాలి.





## రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు

అన్ని విషయాలపై మాట్లాడతా!

కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శ

ముగిసిన లండన్ పర్యటన

విద్య, పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలను రాజకీయ లేదా పరిపాలన యంత్రాంగాలతో అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నట్లు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) యూఎస్ఏ, ఐవోసీ తెలంగాణ చాప్టర్‌లు ఒక ప్రకటనలో తెలిపాయి. దేశ యువత, రాష్ట్రాల అభివృద్ధిలో రాజకీయ వైరుధ్యాలకు కేంద్రం ముగింపు పలకాలన్నాయి. విద్య, సాంకేతిక, ఆవిష్కరణలు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధికి తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆశయాలకు మద్దతు ఇస్తున్నట్లు ఐవోసీ యూఎస్ఏ స్పష్టం చేసింది.



## కొండా సురేఖపై అధిష్ఠానానికి నివేదిక

మంత్రి వైఖరి సరికాదని ఏఐసీసీకి తెలిపిన పీసీసీ

వేటు వేయాల్సిందేనని దిల్లీకి పలువురి ఫిర్యాదు

చిన్నారెడ్డిపైనా పార్టీ సీరియస్ ఇద్దరిపై చర్యలకు అవకాశం !

కొండాపై వేటు పడితే మంత్రివర్గంలోనూ మార్పులు?

## ఆరోగ్యశ్రీ సిబ్బంది జీతాలు వెంటనే విడుదల చేయాలి



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి, భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 'ప్రభుత్వాసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయడం లేదు. ఆ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి 2023 నవంబరు నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ నిధులు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. సిబ్బంది
జీతాలు తక్షణమే చెల్లించడంతోపాటు ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి' అని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నాశనం

"ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 దాకా 'మోదీ జీ సేవా సంకల్ప అభియాన్' పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. రక్తదాన శిబిరాలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు.




భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

దిల్లీ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థ నాశనమైందని, ప్రతి పనిలోనూ 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. విద్యార్థులకు అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఛాత్రోం కీ గూంజ్ (విద్యార్థుల గొంతుక) అంటూ నిరసనలు చేస్తున్నారని, దమ్ముంటే హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించాలని సవాల్ విసిరారు. రాష్ట్రానికి వస్తే విద్యార్థులు ఊరుకోరని, వారి కోసం ఇచ్చిన డిక్లరేషన్ అమలును కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మర్చిపోయిందని విమర్శించారు. ఆదివారం దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన జరిగిన పదాధికారుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం తెలంగాణభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. 'రాష్ట్రంలో దాదాపు రూ.12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. ఈ విషయంపై హైకోర్టు చివాట్లు పెడితే.. ఈ ఏడాదికి అడ్వాన్స్‌గా రూ.2,000 కోట్లు విడుదల చేస్తామని చెప్పింది. ఇంకా మంజూరు చేయలేదు. నిధులు విడుదల చేయాలని సోమ, మంగళ వారాలు హైదరాబాద్‌లో భాజపా కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తా' అని స్పష్టం చేశారు. 'గత భారాస ప్రభుత్వం కుటుంబ పాలనతో దోపిడీకి పాల్పడితే.. ప్రస్తుతం బ్రదర్స్ సర్కార్‌గా మారి దోపిడీ చేస్తోంది. గత ప్రభుత్వం 10 శాతం కమీషన్లు తీసుకుంటే, నేడు 30 శాతం తీసుకుంటున్నారు. 22ఏ పేరుతో పేదల భూముల్ని దోచుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో భాజపాకు ప్రజలు ఓటేస్తారు' అని రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## సమ్మె విరమించిన ఆటో కార్మిక సంఘాలు

వారితో ప్రభుత్వ చర్చలు సఫలం

సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం హామీ

సంయుక్త రవాణా కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్‌కు సమ్మె విరమణ అంగీకార పత్రాన్ని అందజేస్తున్న సంఘాల నేతలు

డిమాండ్లు పరిష్కరిస్తాం-మంత్రి పొన్నం ఆటో కార్మిక సంఘాలు సమ్మె విరమించుకున్నందుకు మంత్రి పొన్నం ధన్యవాదాలు తెలిపారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరంలో 'పల్లె పల్లెకు పొన్నం అన్న, పల్లె పల్లెల్లో ప్రజాపాలన' కార్యక్రమంలోనూ ఆయన మాట్లాడుతూ.. ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ఒక్కోదానికి రూ.1.50 లక్షల వరకు సహాయం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

హైదరాబాద్- న్యూస్‌టుడే, కోహెడ: ఆటో కార్మికుల సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. సంఘాలు ఆదివారం అర్ధరాత్రి నుంచి తలపెట్టిన సమ్మెను విరమించు కొన్నాయి. తాము చేసిన 14 డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీకి చెందిన ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీఏడీఎస్, బీఆర్‌టీయూ తదితర సంఘాల నాయకులు వెల్లడించారు. ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో సంయుక్త రవాణా కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్ నేతృత్వంలో అధికారులు ఆదివారం రాత్రి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆటో సంఘాలు చేసిన పలు డిమాండ్లకు సానుకూలంగా స్పందించారు. ఆర్టీసీ పక్షాన ఎలక్ట్రిక్ ఆటోలు కొనే ప్రసక్తే లేదని, అది దుష్ప్రచారం మాత్రమేనని వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించినట్టు స్పష్టంచేశారు. విధివిధానాల ఖరారుకు సెప్టెంబరు 1వ తేదీ కార్మిక, రవాణాశాఖలు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహిస్తామన్నారు. 2012 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదు కాబట్టి ఛార్జీలు పెంచడానికి అంగీకరిస్తామని, కాకపోతే ఏ మేరకు పెంచాలనేదానిపై తగిన నివేదిక తీసుకొని జీవో విడుదల చేసేందుకు అంగీకరిస్తామని చెప్పారు. ఓలా, ఉబర్ మాదిరి ప్రభుత్వం తరఫున యాప్‌ను ప్రారంభించేందుకు తగిన ప్రక్రియ చేపడతామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు రూ.12 వేల సాయంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## నవంబరు 17 నాటికి స్పందించకుంటే సామూహిక సెలవులు

### సీఎం సార్.. సీపీఎస్ రద్దు చేయండి.



జనజాగరణ సభలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్థితప్రజ్ఞ

నారాయణగూడ :సీఎం సార్.. సీపీఎస్ రద్దు చేయండి. నిన్న మిమ్మల్ని గెలిపించుకున్నాం.. రేపు మళ్లీ గెలిపించుకుంటామని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) అధ్యక్షుడు స్థితప్రజ్ఞ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో డే అయిన నవంబరు 17 నాటికి ప్రభుత్వం స్పందించి సీపీఎస్ రద్దుపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ సామూహిక సెలవులు పెట్టి, జిల్లా కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్షలు చేపడతామని హెచ్చరించారు. డిమాండ్ సాధించుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల భారీ బహిరంగ సభ జరిగింది.రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. 'జులై 11న ప్రారంభమైన జనజాగరణ యాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాల్లో రెండు దశలుగా కొనసాగింది. మొత్తం 119 నియోజకవర్గాల్లో స్థానిక నాయకుల అధ్యక్షతన సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను కలుపుకొని స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీని గుర్తుచేశాం. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ.. గాంధేయ మార్గంలో వినతిపత్రాలు సమర్పించాం. 41 రోజుల సుదీర్ఘ యాత్రకు ముగింపుగా ఈ సభ నిర్వహిస్తున్నాం. రెండు దశాబ్దాలుగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కరవై ఎన్నో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రాష్ట్రంలో ఇప్పటికే ఐదు వేలకుపైగా రిటైర్మెంట్లు జరిగాయి.



# గ్రామం ఒక్కటే...మండలాలు రెండు

## ఒకే గ్రామానికి రెండు పంచాయతీలు

## కంచుగట్లగూడెం గ్రామంలో విచిత్ర పరిస్థితి.

## రెండు పంచాయతీలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు .

**తుంగతుర్తి మన సాక్షి ఆగస్టు 23.**

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనినాగారం మండల కేంద్రంలోనికంచుగట్లగూడెం (గొల్లగూడెం) గ్రామంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఏ ఊర్లికైనా ఒక సర్పంచ్... ఒకటే గ్రామపంచాయతీ, ఒకటే మండలం ఉంటుంది. కానీ ఈ గ్రామానికి మాత్రం ఇద్దరు సర్పంచ్‌లు ఉండడం విశేషం. అంతే కాదు.. ఈ పల్లె రెండు పంచాయతీలే కాదు.. రెండు మండలాల పరిధిలో ఉంది. అన్నీ డబుల్ డబుల్ ఉన్నట్లే సమస్యలు కూడా రెట్టింపు స్థాయిలో ఉన్నాయి. గ్రామంలో ఇలా...కంచుగట్లగూడెం గ్రామంలో మొత్తం 50 కుటుంబాలు, 147 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12 కుటుంబాలను (42 మంది ఓటర్లు) జాజిరెడ్డిగూడెం మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి, మిగిలిన 38 కుటుంబాలు (105 మంది ఓటర్లు)ను నూతనంగా ఏర్పాటు చేసిన నాగారం మండలంలోని పేరబోయినగూపడెం గ్రామ పంచాయతీకి కేటాయించారు. దీంతో ఇక్కడి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో పని నిమిత్తం కొంత మంది 6 కిలోమీటర్లు దూరంలో ఉన్న జాజిరెడ్డిగూడెం మండల కేంద్రమైన అర్వపల్లికి వెళ్లాలి. అలాగే మరికొంత మంది 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగారంబంగ్లాకు వెళ్లాల్సి వస్తుంది. కాగా ఇక్కడి ప్రజలు రెండు మండలాలకు చెందిన వారు కావడంతో ఆయా మండలాల అధికారులు పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు ఏ మండలానికి చెందిన వారో నిర్ధారించుకోలేక కొన్నిసార్లు అయోమయానికి గురవుతూ వారిని రెండు మండల కేంద్రాల చుట్టూ తిప్పుతున్నారు.



**ఇద్దరు సర్పంచ్‌లతో అభివద్దికి ఆటంకం...**

కంచుగట్లగూడెం గ్రామం రెండు గ్రామ పంచాయతీ మధ్య ఉండి ఇద్దరు సర్పంచ్‌లు ఆద్వర్యంలో ఉండటంతో ఇరువురి మధ్య పోటితో అభివద్దికి ఆటంకం కలుగుతుంది. గ్రామంలో మురుగు కాల్వల శుభ్రత, వీధిదీపాలు, గ్రామసభల నిర్వహణ విషయాల్లో రెండు పంచాయతీల మధ్య ఇక్కడి ప్రజలు నిర్లక్ష్యానికి గురవుతూ వెనకబడిపోతున్నారు. దీంతో తమ గ్రామాన్ని మొత్తంగా దగ్గరలో ఉన్న పేరబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోకి తేవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ఒకే గ్రామ పంచాయతీగా ఉంచాలి...
దడిగె మల్లేష్, గ్రామస్తుడు.

మా గ్రామంలో ఉన్న ఓటర్లందరనీ పూర్తిగా పేరబోయినగూడెం గ్రామ పంచాయతీలోనే చేర్చాలి. జాజిరెడ్డిగూడెం పరిధిలో ఉండటం మల్ల మండల కార్యాలయాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి స్పందించి గ్రామాన్ని మొత్తం ఒకే పంచాయతీగా కేటాయించి అభివద్ధి చేయాలి.

# డియస్సీ -2025 స్పోర్ట్స్ కోటాపై విచారణ జరపాలి

## నిసార్ అహమద్.

**మదనపల్లి ఆగస్టు 23 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మెగా డియస్సీ --2025 నియామకాల్లో స్పోర్ట్స్ కోటాకు సంబంధించి యువగళం లో పాల్గొన్న వారి బంధువులకు పోస్టులు ఇచ్చారని అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న అనుమానాలు, కోర్టుల్లో దాఖలైన పిటిషన్లు, బయటకు వచ్చిన ఆడియో--వీడియో ఆధారాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని , దుర్గయ్య అనే బగారుపతక విజేతకు అన్యాయం చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈరోజు మదనపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత అత్యంత కీలకమని, అర్హత ఉన్న ఒక్క అభ్యర్థికి కూడా అన్యాయం జరగకూడదని అన్నారు. తెలుగు దేశం శాసన సభ్యులు ఒక వింత సాంప్రదాయానికి నాంది పలికారని, డి ఎస్ సి లో టీచర్ పోస్టులు పొందినవారి నివాసాల దగ్గరకు వెళ్లి, తాము అర్హత ప్రకారమే ఉద్యోగం పొందామని వారి పిల్లల మీద ప్రమాణం చేయించి ప్రచారం చేయించుకుంటున్నారని ఇదెక్కడి చోద్యమని అందరూ నవ్విపోతున్నారని, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గా టి డి పి ఆముదాలవలస శాసన సభ్యుడు కూన రవికుమార్ ఉన్నారని, రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు గా విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యుడు భరత్ రామ్ ఉన్నారని వీరి ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇచ్చి క్రీడా కోటాలో ఎంపికచేసి అక్రమాలు జరిగాయని ఆరోపిస్తుంటే దానిపై స్పందించకుండా జిమ్మిక్కులు చేస్తున్నారని, 2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డియస్సీ ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ చేపట్టింది. అధికారిక ప్రకటనల ప్రకారం సుమారు 5.7 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అందులో సుమారు 3.36 లక్షల మంది అర్హులుగా తేలారు. తుది ఫలితాల్లో దాదాపు 15,000 మంది ఎంపికయ్యారు.ఇంత భారీ స్థాయిలో జరిగిన నియామక ప్రక్రియపై అభ్యర్థులకు ఏ చిన్న అనుమానం వచ్చినా ప్రభుత్వం దానిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని నిసార్ అహ్మద్ అన్నారు.

మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి మాట్లాడుతూ డి ఎస్ సి --2025లో ప్రత్యేకంగా 3 శాతం మెరితోరియస్ స్పోర్టస్పర్సన్స్ హోరిజాంటల్ రిజర్వేషన్ కింద 421 ఉపాధ్యాయ పోస్టులకు స్పోర్ట్స్ మెగా డియస్సీ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ పోస్టులకు రాత పరీక్ష లేకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. అధికారిక స్పోర్ట్స్ డిస్సీ నోటిఫికేషన్ ప్రకారం సుమారు 3,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారు మొత్తం 5,328 పోస్టు ప్రాధాన్యతలు (పోస్ట్ ప్రిఫెరెన్సస్ ) సమర్పించారని, అందువల్ల స్పోర్ట్స్ సర్టిఫికెట్ల పరిశీలన, వాటి ప్రామాణికత, క్రీడాకారుల సాధించిన స్థాయి, సర్టిఫికెట్ ఇష్యూయింగ్ అథారిటీ మరియు మెరిట్ ప్రియారిటీ లపై పూర్తి పారదర్శకత అవసరమని ఆయన పేర్కొన్నారు.

మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ డిఎస్సీ -2025 నియామకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 335కు పైగా పిటిషన్లు దాఖలైనట్లు కోర్టు విచారణలో వెల్లడైంది. వాటిలో 69 పిటిషన్లు ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోట కు సంబంధించినవని 2026 ఆగస్టు 4న వెలువడిన కోర్టు సంబంధిత నివేదికల్లో పేర్కొనబడిందని, ఇన్ని పిటిషన్లు ఉన్న నేపథ్యంలో “అంతా సక్రమంగానే జరిగింది అని చెప్పడం కంటే, ప్రతి అభ్యర్థి ఫిర్యాదును పత్రాల ఆధారంగా పరిశీలించి తుది నివేదికను ప్రజలకు వెల్లడించడం ప్రభుత్వ బాధ్యత అని , స్పోర్ట్స్ కోట ఎంపికలో అభ్యర్థుల సర్టిఫికెట్లు అత్యంత కీలకమైనవి. సాప్ ప్రకారం అభ్యర్థులు సమర్పించిన సర్టిఫికెట్లను సంబంధిత స్పోర్ట్స్ అసోసియేషన్స్ , ఫెడరేషన్స్ , యూనివర్సిటీస్ నుంచి అధికారికంగా ధృవీకరించిన తర్వాతే పోస్టులు ఇచ్చారా అనేది అనుమానంగా ఉందని వి ఎస్ రెడ్డి అన్నారు.

అయితే ఇదే అంశంలో అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంతో, కేవలం సర్టిఫికెట్ పై ఉన్న సంతకం లేదా ముద్రను పరిశీలించడం కాకుండా:సర్టిఫికెట్ నిజంగా జారీ అయిందా ఆ టోర్నమెంట్ నిజంగానిర్వహించబడిందాఅభ్యర్థి ప్లేయర్ గానే పాల్గొన్నాడా లేక మేనేజర్ కోచ్ ఆఫీసియల్ గా పాల్గొన్నాడాటోర్నమెంట్ ఏ స్థాయికి చెందినదిసంబంధిత ఫెడరేషన్ అసోసియేషన్ కు ఆ టోర్నమెంట్ నిర్వహించే గుర్తింపు ఉందా రిజల్టషీట్ లో అభ్యర్థి పేరు ఉందాప్లేయర్ రిజిస్ట్రేషన్ రికార్డ్స్ తో సర్టిఫికెట్ సరిపోతుందాసాప్ కు పంపిన వెరిఫికేషన్ లో ఏం తేలింది జి .వో .ఎం .నెంబర్ .4లోని అర్హత ప్రమాణాలు పూర్తిగా నెరవేరాయాఅనే అంశాలన్నింటినీ స్వతంత్రంగా పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ కోటలో ఎంపికైన 421 మంది అభ్యర్థుల పూర్తి మెరిట్ ప్రియారిటీ వివరాలు ఎందుకు పారదర్శకంగా అందుబాటులో ఉంచకూడదుప్రతి అభ్యర్థి సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్ ను ఎవరు వెరిఫై చేశారుఏ సర్టిఫికెట్ ను ఏ ఇష్యూయింగ్ అథారిటీ ధృవీకరించిందితిరస్కరించిన సర్టిఫికెట్స్ కు కారణాలను అభ్యర్థులకు అందించారాస్పోర్ట్స్ కోట పై దాఖలైన 69 పిటిషన్లలో ప్రభుత్వం తరఫున సమర్పించిన వెరిఫికేషన్ రికార్డ్స్ ఏమిటివివాదాస్పద సర్టిఫికెట్స్ ఉన్న అభ్యర్థుల ఎంపికను ఫైనలిజ్ చేసే ముందు ప్రత్యేక స్క్రుటిని జరిగిందా వైరల్ ఆడియోలోని ఆరోపణలపై ఫోరెన్సిక్ విచారణ పూర్తయిందా వీటన్నింటిపై సి బి ఐ విచారణ జరిపించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి, ఎన్ ఇర్ఫాన్ ఖాన్, గుండ్లూరు రఫీక్, శ్రీనివాసులు, ఎల్. రఘునాథ రెడ్డి, శీలం రమేష్ అనిల్ కుమార్ రెడ్డి , బొమ్మిశెట్టి మధు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, చరణ్ నవాజ్ అలీ ఖాన్, సాధిక్, ముజీబ్, శారదా రెడ్డి, నాగమణి, డి ఎస్ సి బాధితురాలు షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు

హైదరాబాద్: రాజకీయ కారణాలతోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలపై మాట్లాడతానని వెల్లడించారు. మూడ్రోజుల లండన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి...సోమవారం హైదరాబాద్ రానున్నారు. తన పర్యటన గురించి ముఖ్యమంత్రి ‘ఎక్స్’లో స్పందించారు. “అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిన అంశంపై బలమైన మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి హృదయపూర్వక ధన్యవాదాలు. దేశ ప్రయోజనాల కోసం ఈ విషయంలో అండగా నిలిచిన పార్టీ, నాయకులు, ప్రజలకు ధన్యవాదాలు. లండన్‌లో షెడ్యూలు ప్రకారం సమావేశాలు, కార్యక్రమాలను ముగించా. కొన్ని గంటల్లో ముందస్తు షెడ్యూలు ప్రకారం బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. కేంద్రం రాజకీయ కారణాలతో అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున హైదరాబాద్ తిరుగు ప్రయాణమవుతున్నా” అని పేర్కొన్నారు. “కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రపంచంలోని అత్యుత్తమ సంస్థలను తెలంగాణకు తీసుకురావడమే పర్యటన ముఖ్య ఉద్దేశం. ఐవీలీగ్, ప్రపంచ అత్యున్నత సంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలనే యువత ఆకాంక్షలకు ఈ పర్యటన సమాధానంగా నిలిచేది. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తుపై రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి”అని సీఎం తెలిపారు.

**గుజరాత్ సీఎంకు అనుమతిచ్చి... తెలంగాణ సీఎంకు ఎందుకు నిరాకరించారు**

విద్య, పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలను రాజకీయ లేదా పరిపాలన యంత్రాంగాలతో అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నట్లు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) యూఎస్‌ఏ, ఐవోసీ తెలంగాణ చాప్టర్‌లు ఒక ప్రకటనలో తెలిపాయి. దేశ యువత, రాష్ట్రాల అభివృద్ధిలో రాజకీయ వైరుధ్యాలకు కేంద్రం ముగింపు పలకాలన్నాయి. విద్య, సాంకేతిక, ఆవిష్కరణలు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధికి తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆశయాలకు మద్దతు ఇస్తున్నట్లు ఐవోసీ యూఎస్‌ఏ స్పష్టం చేసింది. రాజకీయ అనుమతి నిరాకరించినా..తెలంగాణ ఆకాంక్షలను నిరాకరించలేరు..తెలంగాణ రైజింగ్ వేగం కొనసాగుతూనే ఉంటుందని వివరించింది. యూకే పర్యటన అనంతరం అమెరికా సందర్శించాలని సీఎం ప్రతిపాదించిన ప్రణాళికకు కేంద్రం అనుమతి నిరాకరణపై తీవ్ర విచారణ, ఆందోళన వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎం అమెరికా పర్యటనకు అనుమతిచ్చి, తెలంగాణ సీఎంకు ఎందుకు నిరాకరించారని ఐఓసీ-యూఎస్‌ఏ వైస్‌ఛైర్మన్ జార్జ్ అబ్రహం ప్రశ్నించారు. అమెరికాలో రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు రాష్ట్రానికి చెందిన వేల మంది కొన్ని గంటల్లోనే పేర్లు నమోదు చేసుకున్నారని ఐఓసీ అమెరికా అధ్యక్షుడు మోహిందర్ సింగ్ గిల్జియాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ సమాల తెలిపారు. యూఎస్ పర్యటనలో న్యూయార్క్‌లో భారీ బహిరంగ సత్కారం, ప్రముఖ అమెరికన్ విద్యాసంస్థలతో ఉన్నతస్థాయి సమావేశాలున్నాయి. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో హైదరాబాద్‌ను విద్య, ఆవిష్కరణలు, నైపుణ్యాలు, పరిశోధనలకు ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ఆకాంక్షను ముందుకు తీసుకెళ్లడమే సీఎం పర్యటన ప్రధాన ఉద్దేశమని తెలంగాణ చాప్టర్ ఛైర్మన్ రామ్మోహన్ గాదుల, ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రెడ్డి గంగసాని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ యెల్మారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర వేముగంటి పేర్కొన్నారు. “సీఎంకు అనుమతి నిరాకరించినా.. ఆయన ఆదేశాల ప్రకారం.. ప్రభుత్వ అధికారుల బృందం షెడ్యూలు ప్రకారం సమావేశాలు నిర్వహిస్తుంది. హార్వర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ), నార్త్ ఈస్టర్న్ విశ్వవిద్యాలయం, వర్జీనియా టెక్ వంటి సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేస్తుంది” అని వారు వివరించారు.

# కొండా సురేఖపై అధిష్ఠానానికి నివేదిక

హైదరాబాద్: పార్టీకి వ్యతిరేకంగా మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలి ఉందని.. వివాదానికి మరింత ఆజ్యం పోసేలా ఆమె వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అధిష్ఠానానికి పీసీసీ ఆదివారం తాజా నివేదిక పంపినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత అసత్య ఆరోపణలు చేస్తే వాటిని సురేఖ సమర్థించడాన్ని కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పుపట్టిన నేపథ్యంలో....‘ఇది తనపై జరుగుతున్న కుట్ర’ అని ఆమె లేఖ రాయడంతో వివాదం మరింత ముదిరింది. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేలా సుస్మిత మాట్లాడినా కొండా సురేఖ కనీసం ఖండించకపోగా, తనపైనే కాంగ్రెస్‌లో కుట్ర చేస్తున్నారని పార్టీ నేతలపై మరోసారి అభాండాలు వేయడం సరికాదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ), పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ(డీఏసీ) గట్టిగా భావిస్తున్నాయి. ఇదే విషయాన్ని ఏఐసీసీకి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పీసీసీ తాజాగా వివరించింది. ఇటు పీసీసీ నివేదికలు, ఎమ్మెల్యేల మీడియా సమావేశాలు, కొండా సురేఖ డీఏసీకి పంపిన లేఖలపై ఏఐసీసీ పెద్దలు అంతర్గత విచారణ చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరికొందరు రాష్ట్ర ముఖ్యనేతలతో ఏఐసీసీ నేతలు మాట్లాడి కొండా సురేఖ వ్యవహారశైలిపై వివరాలడిగినట్లు సమాచారం.అభివృద్ధి పనులకు మంత్రిగా ఆమె ఎలా సహకరిస్తారు?మంత్రిగా ఉంటూ తన కుమార్తెతో నేరుగా సీఎంపైనే ఆరోపణలు చేయించడం సురేఖకు ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ సుస్మిత ఇలాగే అసత్య ఆరోపణలు చేసినట్లు ఏఐసీసీకి పలువురు నేతలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు పలువురు కొండా సురేఖ దంపతులపై పార్టీకి ఫిర్యాదుచేసినప్పుడు కూడా క్రమశిక్షణ కమిటీ విచారణ చేసి సర్దిచెప్పిందని, అప్పుడు అలా వదిలేయడం వల్లనే ఇప్పుడు నేరుగా సీఎంపైనే దాడికి దిగారని ఒక ఎమ్మెల్యే తెలిపారు. వారిపై అప్పుడే క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి ఇక్కడి దాకా వచ్చి ఉండేదికాదని ఏఐసీసీకి, పీసీసీకి తాజాగా ఫిర్యాదు చేసినట్లు వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు తెలిపారు. తమ జిల్లాలోని ఏ ఒక్క ఎమ్మెల్యేతోనూ కొండా సురేఖకు పొసగడం లేదని, ఇక అభివృద్ధి పనులకు మంత్రిగా ఆమె ఎలా సహకరిస్తారని వారు ప్రశ్నించారు.

ప్రతిపక్షాలకు సహకరించేలా...ప్రధాన ప్రతిపక్షాలు భారాస, భాజపాలకు సహకరించే తీరులో...కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత మాట్లాడుతున్నట్లు పార్టీ నేతలు ఏఐసీసీకి చెప్పినట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్టీలు చేస్తున్న ఆరోపణలనే సుస్మిత చేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వీలైతే ఈ రెండు పార్టీల్లో ఏదో ఒక దాని నుంచి టికెట్ తెచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తీరుగా సుస్మిత మాటలు ఉన్నాయని పార్టీకి ఫిర్యాదు చేసినట్లు ఒక ఎమ్మెల్యే వివరించారు. మంత్రి కుటుంబ సభ్యురాలే ఇలా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటం వల్ల కార్యకర్తల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని, కొండా సురేఖపై గట్టి చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రతిష్ఠపైనా ప్రభావం పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన వివరించారు.

# సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా

## అఖిలపక్ష నాయకుల పిలుపు.



నారాయణపేట టౌన్, ఆగస్టు 23 మనసాక్షి :-

నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సొసైటీలలో 51 కోట్ల అక్రమ లావాదేవిలు జరిగాయయని, అవినీతికి పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ఓం ప్రకాష్, బహుజన సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు బొదిగల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) జిల్లా అధ్యక్షుడు గవినోల శ్రీనివాస్ సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ,రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మడివాల్ చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కెంచి నారాయణ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అఖిలపక్ష నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

చేనేత కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 9న జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయబోతున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం ను నిరసిస్తూ సొసైటీ పెద్దల అక్రమ లావాదేవీల పైన విచారణ చేపట్టలని కోరుతూ ఈ ధర్నా జరగబోతుందని తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీలలో సభ్యత్వం ఇవ్వాలని ఎన్ని సార్లు విన్నవించుకున్న సొసైటీ ని నడిపిస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ లావాదేవీలను తమ వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటున్న అధ్యక్ష కార్యదర్శులను సొసైటీ సభ్యత్వాలనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.చేనేత సొసైటీ కార్మికుల కోసం పనిచేయాలి తప్ప కొద్దిమంది స్వార్థపర ప్రయోజన కోసం కాదన్నారు. నేతన్న బీమా యోజన కింద ప్రభుత్వం అందజేస్తున్న ఐదు లక్షల రూపాయలు దళారీల చేతిలో పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్న గాంధీనగర్ చేనేత కార్మికుల ఇళ్లకు యజమాన్యపు హక్కులు కల్పించాలన్నారు. 1961 సంవత్సరంలో గాంధీనగర్ సొసైటీ ఆధ్వర్యంలో 100 మంది చేనేత కార్మికులకు 444 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు అందజేసి ఇల్లు నిర్మించి ఇచ్చారన్నారు. అయితే కార్మికులకు ఇంటి యజమాన్యపు హక్కులు కల్పించకపోవడం వలన సొంత ఇంటిలోనే పరాయివారిలా జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు . చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ కి విన్నవించిన పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. వీధి వీధిన చేనేత కార్మికులను సమావేశపరిచి గడపగడపన నేతన్నను కలవడం జరుగుతుందన్నారు. అనంతరం చేనేత ఉద్యమ కరపత్రాన్ని అఖిలపక్షం నాయకులు విడుదల చేశారు .

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు గుడ్సే నర్సింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవ నాయుడు, సిపిఎం నారాయణపేట పట్టణ నాయకులు సోఫీ బజార్ హుస్సేన్, బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు అశోక్, గౌతమ్ శివ ,అజయ్, చేనేత కార్మిక సంఘ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజీ తుల్జారం, చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు యాబన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 23 మన సాక్షి



నవాబుపేట బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని,ఏ కష్టంలోనైనా వారికి తోడుగా నిలుస్తామని మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు.కార్యకర్తల కుటుంబాల్లో విషాదం చోటుచేసుకున్న సమయంలో వారికి ధైర్యం తెలపడం జరిగింది.మండలంలోని గుబ్బడి గుచ్చా తాండకు చెందిన గోపాల్ నాయక్ తండ్రి సక్రు నాయక్,ఊరంచు తాండకు చెందిన రాముల నాయక్,తాత గాంగ్య నాయక్ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆదివారం ఆయా కుటుంబాలను పరామర్శించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ."బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి బలం.కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటాం.కుటుంబ సభ్యుడిగా వారి వెంట నిలబడి ధైర్యం కల్పిస్తాం"అని అన్నారు.కార్యకర్తలు,వారి కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు,మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి,గండు చెన్నయ్య,గోపాల్ గౌడ్,ప్రతాప్,తాహేర్,అంజయ్య నాయకులు వెంకటయ్య,సురేందర్,మాజీ వార్డు మెంబర్ నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## పేట జిల్లా మహిళా కబడ్డీ జట్ల ఎంపిక.



నారాయణపేట టౌన్, ఆగస్టు 23 మనసాక్షి :-

నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యం లో జిల్లా మహిళా కబడ్డీ జట్ల ఎంపికలు ఆదివారం నారాయణపేట స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూల ల నుంచి సుమారు 500 మంది మహిళా క్రీడాకారి ణులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభావంతులైన క్రీడాకారిణులను ఎంపిక చేసి జిల్లా జట్లకు ప్రాతిని ధ్యం వహించే అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చెన్నారం వెంకటప్ప ఆధ్వర్యంలో నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320ఏ మల్టిపుల్ కౌన్సిల్ మెంబర్ లయన్ డాక్టర్ హరి నారా యణ భట్టడ్ క్రీడాకారిణు లను పరిచయం చేసుకొని, వారితో మాట్లాడి, వారి భవిష్యత్ క్రీడా ప్రయాణా నికి ఆల్ ది బెస్ట్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ పి ఇ టి నరసింహులు, లయన్ బి. సాయినాథ్ ,పాస్ట్ సెక్రటరీ, వారియర్స్ డిఫెన్స్ అకాడ మీ డైరెక్టర్ లయన్ శాంత , లయన్ ఎస్. చక్రవర్తి , వ్యాయామ ఉపాధ్యా యులు అనంతసేన, బాలరాజు, వేణు, శేఖర్ , భీమ్ రెడ్డి గారు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా మహిళా క్రీడాకారి ణులకు కబడ్డీలో మంచి అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్న నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు అభినందించారు.

## ధార్మిక ఎండోమెంట్ సెల్ పేట నియోజకవర్గ వార్డుల అభ్యర్థుల నియామకం.



నారాయణపేట టౌన్, ఆగస్టు 23 మనసాక్షి :-

ధార్మిక సెల్ భారతీయ జనతా పార్టీ నారాయ ణపేట నియోజకవర్గ కన్వీనర్ గా చంద్రమోహన్ టక్, కో కన్వీనర్ గా చెన్న కేశవులు కొండ, రెండవ వార్డ్ నుండి శివరాజ్ చిల్లల్, 8వ వార్డు నుండి గోనూర్ రఘు, 15వ వార్డు నుండి వీరేష్ గౌడ్, 21వ వార్డు నుండి దత్త రావు కమలాపురిల ను మహబూబ్నగర్ ఇంఛార్జి భారతీయ జనతా పార్టీ ఆఫీసులో రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్య ప్రకాష్ నియా మక పత్రాలు అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో నారా యణపేట జిల్లా ఎండోమెం ట్ సెల్ కన్వీనర్ మోనేష్ చారి కో కన్వీనర్ ఇంజనుర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికంపై పోరు కు సీఎం రిలీఫ్ ఫండ్ ఊతం



కుల్కచర్ల, ఆగస్టు 23, మన సాక్షి:

నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన తుప్పుడు రవి కి 66,000/- రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు కచ్చితంగా వరం లాంటిదని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమ పథకాల గురించి ఆలోచించి రైతులకు నిరుపేదలకు బాసటగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, ఉప సర్పంచ్ వడ్డే లక్ష్మీ చిన్న వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, కె నర్సింగ్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, వెన్నచేడ్ ఆనందం, జగన్, మధు గౌడ్, బార్ల నర్సింలు, నర్సింలు మరియు పొట్టి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆటో, క్యాబ్, కారు, తుఫాన్ డ్రైవర్స్ బందును విజయవంతం చేద్దాం.

నారాయణపేట టౌన్, ఆగస్టు 23 మనసాక్షి :-

ఆగస్టు 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ కారు ఆటో డ్రైవర్ బందును విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా బలరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ వెహికల్ ఆటోలు పరిమిషన్ ఇవ్వడం వలన ఆటో డ్రైవర్స్ తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు . ఇది నేడు హైదరాబాద్ కి పరిమితమైనప్పటికీ భవిష్యత్తులో వివిధ జిల్లాల కూడా విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్స్ కు ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ ఆటో అనుమతి ఇవ్వడం శరఘాతమన్నారు . ఆటో ,తుఫాను ,కారు , వ్యాన్ క్యాబ్ తదితర రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ ల సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆటో డ్రైవర్స్ కు జీవన భృతి 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల పరామర్శ

వెల్దండ ఆగస్టు 23 మన సాక్షి:



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు పోలె శ్రీరాములు విధులు నిర్వహిస్తూ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురయ్యారు. వెల్దండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ, కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ తాండ్రబాలు, నియోజకవర్గం అధ్యక్షులు రామాంజనేయులు, తాలూకా ఉపాధ్యక్షులు దూళ్ల రామస్వామి, ప్రధాన కార్యదర్శి జంగయ్య లు ఆదివారం ప్రమాద బాధితుని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సెప్టెంబర్ 1న పేటలో యోగాసన పోటీలు.

నారాయణపేట టౌన్, ఆగస్టు23 మనసాక్షి :-



నారాయణపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1 సెప్టెంబర్ మంగళవారం యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నారాయణపేట నందు యోగాసన పోటీలు ఏర్పాటు చేసినట్లు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎం. అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకొండ ప్రవీణ్ తెలిపారు. ఈ యోగా పోటీలు సబ్ జూనియర్స్ (10-14),జూనియర్స్ (14-18), సీనియర్స్ (18-28),సీనియర్స్ (28-35) ఏ, సీనియర్స్ (35-45) బి , సీనియర్స్ (45-55)సి గ్రూపులలో బాలురు, బాలికలకు వేరువేరుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ సింగిల్ పేయర్ రిథమిక్ లలో యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు ఆధార్ కార్డు బోనఫైడ్ లతో హాజరు కావాలని 1 మార్చ్ 2026 నాటికి వయసు ఆధారంగా నిర్ణయిస్తున్నట్లు వారు తెలిపారు. మిగతా వివరాలకు 9963345401,9440291672 గల సెల్ ఫోన్ లకు సంప్రదించాలని వారు కోరారు.

## రెహమాన్ మృతి చాలా బాధాకరం

అర్వపల్లి ఆగస్టు 23 మన సాక్షి



వ్యవసాయం చేస్తున్న రైతు విద్యుత్ షాక్ తో మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన, షేక్ రెహమాన్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి మాట్లాడారు. రెహమాన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ వేల్పుల రమేష్ ముదిరాజు , మాజీ సర్పంచ్ పాలల్లి సురేష్, మార్కెట్ డైరెక్టర్ జలంధర్ జ్యోతులమల్లయ్య, కరుణాకర్ రెడ్డి జితేందర్ రెడ్డి నల్ల గుండ్ల నాగేందర్ శంకర్ ఉపేందర్ వెంకటాద్రి మహేష్ ,రాము, నరసింహారావు రాములు శంకర్ షాబుద్దీన్ లతీఫ్ సయ్యద్ ఇక్బాల్ పాల్గొన్నారు

## పోలే శ్రీరాములుకు చెదురుపల్లి గౌడ సంఘం ఆర్థిక సాయం

వెల్దండ ఆగస్టు 23 మన సాక్షి:



ఇటీవల పారిశుద్ధ్య పనులలో భాగంగా పనిచేస్తూ విద్యుత్ షాక్ తగిలి చికిత్స పొందుతున్న శ్రీరాములును చెదురుపల్లి గ్రామ గౌడ సంఘం నేతలు పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి తక్షణ కర్చులకు గాను రూ.10 వేల రూపాయలను ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, లింగమయ్య గౌడ్, బచ్చన్న గౌడ్, శ్రీరాములు గౌడ్ ,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కరెంటు కోతలు ఎత్తివేయాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 23 మనసాక్షి :-



కరెంట్ కోతలు ఎత్తివేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నారా యణపేట నియోజకవ ర్గంలోని రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని, ప్రస్తుతం సుమారు 12 గంటల మేర మాత్రమే విద్యుత్ అందు తోందని అన్నారు. అందు లోనూ రెండు, మూడు గంటల పాటు మధ్యలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచి త విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగు నీరు అందించడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. అదేవిధంగా నారాయణ పేట జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతు లు తీవ్ర ఇబ్బందులు పడు తున్నందున జిల్లాను కరు వు జిల్లాగా ప్రకటించి, రైతు లకు తక్షణమే అవసరమై న సహాయాన్ని అందిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యల ను ప్రభుత్వం వెంటనే పరిష్క రించి, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సూర్య క్షేత్రంలో శ్రావణ ఏకాదశి పూజలు

అర్వపల్లి ఆగస్టు 23 మన సాక్షి



తెలంగాణ రాష్ట్రంలో ఏకైక సూర్యదేవాలయంగా భక్తులకు దర్శనం ఇస్తున్న తిమ్మాపురం జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణం ఏకాదశి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యనారాయణ స్వామి దర్శనం చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా నుండి కాక ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజాము నుంచి భక్తులు తరలివచ్చారు 12 గంటలకు అభిషేకం అలంకరణ అర్చన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకు లు కాకులారపు జనార్ధన్ రజిత రెడ్డి, గణపురం నరేష్ ,ఇంద్రారెడ్డి అర్చకులు, భీమ్ పాండే అంకిత్ పాండే, మహిళా భక్తులు, పులిచెర్ల ధనలక్ష్మి నరహరి యాదవ్, మాద రాములమ్మ, లింగంపల్లి నాగమ్మ, పులిచెర్ల వినోద, కనుకు రేణుక, కనుకునరసయ్య ,ముదిరాజ్ పాల్గొన్నారు

# ప్రతిభావంతుల ప్రోత్సాహమే సమాజాభివృద్ధికి పునాది

**సూర్యాపేట ఆగస్టు 23 మనసాక్షి**




ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజాభివృద్ధికి బాటలు వేయవచ్చని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్య మాత్రమే సమాజాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్న ఆయన, సంక్షేమ పథకాల కంటే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 12 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కష్టపడి, స్వశక్తితో అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు. పద్మశాలిలు రాజకీయాల్లోకి మరింతగా రావాలని, అందుకు అన్ని రాజకీయ పార్టీలు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. తాను పద్మశాలి కావడం వల్లే తెలుగు అకాడమీ చైర్మన్‌గా అవకాశం లభించిందని పేర్కొంటూ, తెలుగు అకాడమీ తరఫున ఇంటర్మీడియట్ తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల నగదు పురస్కారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. తమ అకాడమీ ప్రతి సంవత్సరం దాదాపు రూ.10 కోట్ల విలువైన పుస్తకాలను ముద్రిస్తోందని తెలిపారు. సూర్యాపేటతో తనకు ఎంతో అనుబంధం ఉందని, మారోజు వీరన్న వంటి ప్రముఖులను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. సూర్యాపేట కొంతకాలంగా అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందని వ్యాఖ్యానించారు. తాను జీవించే కాలంలో తెలంగాణలోని 33 జిల్లాలను సందర్శించి అక్కడి పద్మశాలి సోదరులను కలుసుకోవాలన్న సంకల్పం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.

తాను తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్‌కు అనుచరుడినని తెలిపారు. చారిత్రక నిర్మాణాలను కూల్చివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనాభా పరంగా ఐదవ స్థానంలో ఉన్న పద్మశాలిలు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాలను ఏర్పాటు చేయకుండా, సమాజ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పద్మశాలి సమాజ అభ్యున్నతికి, తెలుగు అకాడమీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. బీసీ అజెండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పెండం చంద్రశేఖర్, విశిష్ట అతిథి ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా, అధ్యక్షులు పెండం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి చల్లమల్ల వెంకటరమణ, కోశాధికారి పెండెం కృష్ణ కుమార్, కార్యవర్గం సభ్యులు వైద్యులు పెండం వెంకటరమణ, మానుపూరి రాములు, ముషం రవి, రావిరాల మల్లయ్య, యలగందుల రామలింగయ్య, మానుపూరి ప్రసాద్, సన్మాన గ్రహీతలు కందలగడ్డ మల్లికార్జునరావు, కొంపల్లి అజయ్ కుమార్, గాజుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా రాంబాబు

**అందోలు, ఆగస్టు 23, మన సాక్షి :**



తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.సంఘం వ్యవస్థాపకులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా సంఘాన్ని జిల్లాల వారీగా విస్తరించే క్రమంలో వివిధ జిల్లాలకు కన్వీనర్లను ఏకగ్రీవంగా నియమించారు.అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎ. రాంబాబు ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాంబాబు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని రాంబాబు వెల్లడించారు.జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబ్నగర్ జిల్లా మనసాక్షి ఆగస్టు 23**

నవాబుపేట మండలం మల్లికార్జున హోటల్ ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీల సమావేశం శాంతయ్య,ఎం ఎస్. పి. జిల్లా నాయకులు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నిర్మాణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి మాదిగ యువతతో, గ్రామ మండల కమిటీలను నిర్మించాలి సమ సమాజం కోసం జరిగే పోరాటంలో మాదిగ నాయకులు సెప్టెంబర్ నెల 9 న ఛలో వరంగల్ ఎమ్మార్పీఎస్, జాతీయ సదస్సు విజయవంతం చేయడం పిలుపునిచ్చారు మండలంలోని గ్రామాల, కమిటీలు త్వరగా పూర్తి చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ అధ్యక్షులు: కోస్గి శంకర్ అధికార ప్రతినిధి: మాదాసు కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాదాసు, కృష్ణయ్య, మహేష్ , కార్యదర్శి బైండ్ల గోపాల్ , ఉపాధ్యక్షులు దామోదర్,మహేందర్,యాదయ్య కార్యదర్శి రుద్రారం శ్రీను, ప్రచార కార్యదర్శి పెంటోల్ల నరసింహులు, సహాయ కార్యదర్శి ఉత్తరాస్పల్లి నరసింహులు, ముక్కని స్వామి మీసాల అశోక్, గడ్డం బాలకిష్టయ్య, సంయుక్త కార్యదర్శి కోశాధికారి పెంటోల్ల నరసింహులు రుద్రారం శ్రీను ఎన్నికయ్యారు. ఎం ఎస్ పి మండల కమిటీ అధ్యక్షులు: మాదాపురం వెంకటయ్య మాదిగ అధికార ప్రతినిధి కారుకొండ బాల్ చెన్నయ్య ప్రధాన కార్యదర్శి అమ్మ పూరి యాదయ్య ఉపాధ్యక్షులు కొన్నింటి బాలయ్య, ప్రచార కార్యదర్శి మర్నే యాదయ్య ,సహాయ కార్యదర్శి డప్పు బాలకిష్టయ్య, కోశాధికారి కోస్గి కేశవులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో అంకురి నర్సింగ్ అమ్మపూర్ కొండాపూర్ గణేష్ రామస్వామి నవాబుపేట ఆనంద్, గురుకుల శ్రీనివాసులు, మహేందర్, శివరాములు, తోకల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలగూడెం జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుర్రంపోడు, ఆగస్టు 23,మన సాక్షి :**

గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 విద్యా సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు దర్వేశిపురంలోని ఆనందపు రామ్మూర్తి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగింది . ఒకే తరగతి గదిలో కలిసి చదువుకుని, దాదాపు పదిహేనేళ్ల తర్వాత మళ్లీ ఒకే వేదికపై కలుసుకునే సరికి ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. తమ చిన్ననాటి ప్రాణస్నేహితులను ఒకరినొకరు కౌగిలించుకుని, ఆప్యాయంగా పలకరించుకుంటూ పూర్వ విద్యార్థులు ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు.పాఠశాల రోజుల్లో జరిగిన మధుర స్మృతులను నెమరువేసుకుంటూ, నాటి అల్లరి పనులు, తరగతి గదిలో జరిగిన హాస్య సంఘటనలను ఒకరితో ఒకరు పంచుకుంటూ పూర్వ విద్యార్థులంతా తమ బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. ఈ ఆత్మీయ కలయిక సందర్భంగా.. తమకు అక్షరాలు నేర్పించి, క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు అందించి, ఈరోజు సమాజంలో ప్రయోజకులుగా తీర్చిదిద్దిన నాటి గురువులను విద్యార్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. బిజీ జీవితంలో ఎంత దూరంలో ఉన్నప్పటికీ, చిన్ననాటి స్నేహాన్ని గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమానికి తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గురువుల రుణం తీర్చుకోలేనిదని, వారి మార్గదర్శకత్వంలోనే తామంతా ఉన్నత స్థానాల్లో నిలబడగలిగామని కృతజ్ఞత భావంతో చాటారు. అనంతరం సహచర విద్యార్థిని, విద్యార్థులందరూ కలిసి ఎంతో ఉత్సాహంగా వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కొరకు రిలే నిరాహార దీక్షలో అడ్తి అసోసియేషన్

**సూర్యాపేట ఆగస్టు 23 మనసాక్షి**



జాతీయ రహదారి 65 కు సమాంతరంగా రైల్వే లైను, రైల్వే కారిడార్ సాధన కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ అడ్తి అసోసియేషన్ అద్యక్షులు తూ డి విద్యాసాగర్ అన్నారు. ఆదివారం రైతు బజార్ వద్ద రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరంలో వారు ఒక రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి రైల్వే లైన్ మార్గం వచ్చినట్లయితే వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. పట్టణంలోని గాంధి విగ్రహం నుండి రైతుబజార్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి కుమార్ కోశాధికారి ఉప్పల నరసింహారావు, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావుగౌరవ సలహా దారులు రంగినేని వెంకటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కందిమల్ల సత్యనారాయణ, శ్రీరంగం నరసింహారావు, గుండా సుధాకర్, ఉప్పల చంద్ర వెంకన్న, తోట బిక్షం, సిరా మహేందర్ , బజ్జూరి శ్రీనివాస్, మహంకాళి ఉపేందర్, నరేంద్రుని నర్సింగ్, తొగరి కామంచయ్య, బోనగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**సూర్యాపేట ఆగస్టు 23 మనసాక్షి**



కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉద్యోగులతో కలిసి బయలుదేరిన సందర్భంగా వారు మాట్లాడారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, సతీష్ మౌనిష్ వర్మ, వంశీ, సతీష్, జోష్ణ, పుష్పలత, శైలజ, సరిత, సునీత, పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు

**ధర్మారం, ఆగస్టు, 23 ,మన సాక్షి,**



ఈరోజు ధర్మారం మండల ప్రదేశ్ కాంగ్రెస్ పెద్దపెల్లి జిల్లా కమిటీ సభ్యులు హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం నికి గాంధీభవన్లో ఈరోజు సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్, అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కార్యదర్శి మరియు రాష్ట్ర ఇన్చార్జి వినోద్ కల్వకార్ హాజరై మాట్లాడుతూ, సేవాదళ్ ను, రాష్ట్రస్థాయి నుండి బలోపేతం చేయాలని మరియు సేవాదళ్ స్వాతంత్ర పోరాటంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిన ఘనత సేవాదళాన్ని సేవాదళకు మన దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ మొట్టమొదటి అధ్యక్షులు అన్నారు. సేవాదళ్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సేవాదళ్ నామాలు సామాజిక స్పృహ కలిగి సేవా భావం కలిగి పనిచేసే నట్లయితే సమాజంలో ఎంత గౌరవం ఉంటుంది మన పార్టీకి చరిత్ర లేదు కానీ మన కాంగ్రెస్ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్న పార్టీ ఈ పార్టీలో పనిచేయుచున్న మీరందరూ ఎంత గౌరవం గొప్పతనం అని అన్నారు. సేవాదళ్లో పనిచేస్తున్న రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులకు నామినేట్ పదవుల్లో అవకాశం ఇయ్యాలని నాయకులు సూచించిన వారి సంక్షేమ కార్య క్రమంలో వారికి సరైన గుర్తింపు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మాట్లాడుతూ సేవాదళ్లో పనిచేస్తున్న రాష్ట్ర జిల్లా మండల నాయకులకు నామినేట్ పదవుల్లో సరైన ప్రధాని తీస్తే పార్టీ బలపడుతుంది. ఇందిరమ్మ గృహ సెలెక్షన్ లో గాని సంక్షేమ పథకాల్లో వారికి సముచిత స్థానం కల్పించాలి అని 33 జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జాతీయ నాయకులు, మల్లేశం ,ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాదళ్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మూడు జిల్లా నాయకులు ఎండి రఫీ, నీ పెట్టాం తిరుపతి ,ఇంజాపూరి కుమార్ ,పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్, మరియు తదితులు పాల్గొన్నారు. బొల్లి.స్వామి ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు,

## గుప్త నిధుల కోసం.. ముగ్గురు అరెస్ట్

**వెల్దండ ఆగస్టు 23 (మన సాక్షి):**



గుప్త నిధుల తవ్వకాల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు వెల్దండ ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం రాచూరు తండా సమీపంలో కొంతమంది వ్యక్తులు గుప్త నిధులు తవ్వకానికి పాల్పడుతున్నట్లు శనివారం రాత్రి ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పరిశీలించగా ఒక జెసిబి, ద్విచక్ర వాహనాన్ని, ముగ్గురు వ్యక్తులను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఆ ముగ్గురు వ్యక్తుల వివరాలు ఇలా ఉన్నాయి.. గుత్తి సత్యనారాయణ (40) రాచూరు గ్రామం, కేతావత్ శంకర్ (34) హరియా నాయక్ తండ, కేసారపు శ్రీశైలం (25) జెసిబి డ్రైవర్ వెల్దండ గ్రామం అనే ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ గుప్త నిధుల తవ్వకాలలో పట్టుబడిన జెసిబి టీజీ 06బీ 1171, టీఎస్ 07 జిబి 8362 (హోండా షైన్) వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా కొంతమంది పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## పారిశుధ్య కార్మికుడికి అండగా నిలిచిన గ్రామస్తులు

**వెల్దండ ఆగస్టు 23 మన సాక్షి:**



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం, చెదురుపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు పోలే శ్రీరామ్ విధులు నిర్వహిస్తూ ఇటీవల విద్యుత్ షాక్ కు గురయ్యారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెంటనే ఆయనను కల్వకుర్తిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పొందుపరిచి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ యజమాని ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి చెదురుపల్లి గ్రామస్తులు తక్షణ ఆసుపత్రి ఖర్చులకు గాను రూ. 31 వేల రూపాయలు అతని భార్య జయమ్మకు అందజేశారు. ఆపత్కాలంలో అండగా నిలిచి ఉదారత చాటుకున్న గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధన్సింగ్ నాయక్, ఉప సర్పంచ్ మెరుగు సహదేవ్, తిరుపతయ్య గౌడ్,మరియు వార్డు సభ్యులు నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటున్న యువ నాయకులు పోలే అశోక్,లక్ష్మణ్, పోలే తిరుపతిలతో పాటు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్, మేరామా తల్లి పూజ



**సూర్యాపేట ఆగస్టు 23 మనసాక్షి**

లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మేరామా తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో ఎబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ అధ్యక్షతన కడవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుకొగలరు, పుట్టకొకరుగా ఉన్న లంబాడీల ఐక్యం చేసి సమాజంలో ఉన్నతంగా జీవించాలని చైతన్యం చేసిన మహనీయులు సేవాలాల్ మహారాజని గుర్తు చేశారు. అనాదిగా వస్తున్న లంబాడీల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను నేటి తరానికి అందించి ముందుకు కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. అంతకుముందు సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండార్ తో పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మేరామా తల్లి గొర్రెపోతులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు వస్రం నాయక్, రెడ్య నాయక్, ఫుల్ సింగ్ నాయక్, పోరియా నాయక్, వెంకన్న నాయక్, రవి నాయక్, బాలాజీ నాయక్, మాతృనాయక్, నాగు నాయక్, వీరన్న నాయక్, రవీందర్ నాయక్, వెంకన్న నాయక్, లింగా నాయక్, రాజేష్ నాయక్, యాకుబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడా ఘనంగా కట్టమైసమ్మ తల్లి వార్షికోత్సవం





**పటాన్చెరు, ఆగష్టు 23/(మనసాక్షి) :**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల పరిధిలోని సిద్ధార్థ కాలనీలోని శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొని కట్టమైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామదేవతలుగా కొలువైన అమ్మవార్లకు మన హిందూ ధర్మంలో ఎంతో విశిష్టమైన స్థానం ఉందన్నారు. మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను, సంస్కృతి--సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

సిద్ధార్థ కాలనీలో భక్తుల విశ్వాసంతో ప్రారంభమైన కట్టమైసమ్మ అమ్మవారి ఆలయం నేడు భక్తుల ఐక్యత, సహకారం మరియు సంకల్పంతో మరింత అభివృద్ధి చెందడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఆలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను, ధైర్యాన్ని అందించే పవిత్ర స్థలంగా నిలవాలని ఆకాంక్షించారు. సిద్ధార్థ కాలనీ ప్రజలపై కట్టమైసమ్మ తల్లి కృప, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, కాలనీ మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే మన హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాలు, దేవాలయాలు మరియు సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, కట్టమైసమ్మ ఆలయ టెంపుల్ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కాలనీ నాయకులు మరియు భక్తులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## సోమన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**అర్వపల్లి ఆగస్టు 23 మన సాక్షి**

మండల పరిధిలోని కోడూరు గ్రామ సర్పంచ్ వల్లపు అవిలమ్మ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వల్లపు సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు. ఆదివారం కోడూరులో గుండెపోటుతో మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లపు సోమయ్య భౌతిక గాయానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, వ్యవసాయ కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ సామా అభిషేక్ రెడ్డి, సోమన్న కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, డిసిసి సెక్రెటరీ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి అవిలయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు, రవీందర్ , కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులు , డ్రగ్స్, గంజాయి పై అవగాహన



**అర్వపల్లి ఆగస్టు 23 మన సాక్షి**

వర్షాకాలం సీజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సీజనల్ వ్యాధులను ఏ విధంగా, నిర్మూలించాలి అదేవిధంగా గ్రామాల్లో పెరుగుతున్న ,గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తమ పాటల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని తెలంగాణ సంస్కృతి సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వెన్నెల నాగరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో కూడా వన మహోత్సవాలు, వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన, గంజాయి డ్రగ్స్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తో పాటు ఈర్ల సైదులు, శంకర్ ,లక్ష్మి, మేడిపల్లి వేణు రాధ శిరీష పాల్గొన్నారు

## ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు

**గరిడేపల్లి ఆగస్ట్ 23 మనసాక్షి**



సూర్యాపేట భారతీయ జనతా పార్టీ ఎస్సీ (దళిత) ప్రధాన కార్యదర్శిగా పగరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ 10వ వార్డు మెంబర్ కాంపాటి రాజు (మాదిగ) నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంపాటి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి, ఎస్సీ మోర్చా విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కాంపాటి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ మల్లినాథ శతకం గ్రంథావిష్కరణ

**తుంగతుర్తి మన సాక్షి ఆగస్టు 23.**



తుంగతుర్తి ప్రాంతానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త రచించిన గ్రంథావిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. ఈ పుస్తక రచయిత ఎర్ర హరికిషన్ మాట్లాడుతూ శ్రీశైలంలోని ధర్మపథంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొన్నారు. శ్రీశైలంలోని ధర్మపదంలో జరిగిన ఈ పుస్తక రచయిత తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త కవి పండితుడు జ్యోతిష్య సిద్ధాంతి పంచాంగ కర్త రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జడ్పిహెచ్ఎస్ పసునూరుప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎర్ర హరికృష్ణ అనే కలం పేరుతో రచించిన శ్రీ మల్లినాథ శతకం అనే శ్రీశైల మహాత్మ గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఆలయ పీఆర్ఓ శ్రీ శ్రీనివాసరావు , ప్రముఖ కవి, సాహితీవేత్త, సినీ దర్శకులు శ్రీ దోరవేటి చెన్నయ్య , వర్ధమాన సినీ నటి కుమారి సీతాంజలి , వేదపండితులు శ్రీ కే.వి. సత్యబ్రహ్మాచార్యులు , తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ గుండగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు ప్రముఖ కవులు ముఖ్య అతిథులుశ్రీ గడ్డం కృష్ణా రెడ్డి, శ్రీ ఆలకుంట్ల లింగయ్య . వర్ధమాన కవి శ్రీ యర్ర హరీష్ అగ్నిహోత్ర ., శ్రీ యర్ర యశ్వంత్ రాయ్ .మరియు వందలాదిమంది వేదపండితులు, శ్రీ మల్లికార్జున స్వామి భక్త కోటి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస కళ్యాణోత్సవం

**నాచారం,ఆగస్టు23,మన సాక్షి**



నాచారంలోని శాంతి గార్డెన్స్‌లో శ్రీ వెంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం నిర్వాహకులు మాట్లాడుతూ తిరుమల శ్రీవారికి సంకల్పించిన 111 కళ్యాణాల లో భాగంగా నాచారంలోని శాంతి గార్డెన్స్ లో 109వ శ్రీనివాస కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# అనంతారంలో ఘనంగా బోనాల పండుగ

### ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి.

**పటాన్చెరు, ఆగష్టు 23/(మనసాక్షి) :**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు గోపాల్, రాములు, అశోక్, ప్రభాకర్, శ్రీకాంత్, లక్ష్మణ్, నర్సింలు, మానయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవం

### ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట ఆగస్టు 23 మనసాక్షి**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవం అని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో కొలువై ఉన్న శ్రీ ఎరుకల నాంచారమ్మ బోనాల ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని కోళ్లను యాటలను బలిచ్చారు. లిఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కుంభం రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల దరఖాస్తుల గడువు మరో 15 రోజులు పొడిగించాలి

### సిపిఎం మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య

**శాలిగౌరారం ఆగస్టు 23 మనసాక్షి**



తెలంగాణ సామాజిక భద్రతా పెన్షన్లు దరఖాస్తు గడువు పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రతా పెన్షన్ లో సర్టిఫికెట్ల విషయంలో ఆలస్యం అవుతుందని అన్నారు. వికలాంగులు,చేనేత గీత వితంతువులు,ఒంటరి మహిళలు ఆఫీసుల చుట్టూ తిరగడం వల్ల సర్టిఫికెట్ లు జారీ చేయడంలో ఆలస్యం జరుగుతున్నదని,ఈ విషయాన్ని అధికారులు గమనించి మరో 15 రోజులు దరఖాస్తులు గడుపు పెంచాలని అన్నారు. వృద్ధాప్య పెన్షన్లు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కల్లూరు లింగయ్య మండల మాజీ కోఆప్షన్ సభ్య లు దాసరి దేవచిత్తం,మక్కా బుచ్చి రాములు,నక్కల జ్యోతి బసు,సిరిపంగి ఆంజనేయులు, డెంకెల లింగయ్య,బల్లెం వెంకటయ్య లు తదితరులు పాల్గొన్నారు.

## పోలోజు దక్షిణ చారికి ఘనంగా సన్మానం

**గుర్రంపోడు, ఆగస్టు 23, మన సాక్షి**

:

-



గుర్రంపోడు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం గౌరవ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ములకలపల్లి గ్రామానికి చెందిన పోలోజు దక్షిణ చారి నియామకం పట్ల హర్ష వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ములకలపల్లి గ్రామంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, మండలి లింగయ్య పాల్గొని మాట్లాడారు. తమ గ్రామానికి చెందిన దక్షిణ చారి మండల స్థాయి గౌరవ అధ్యక్షులుగా ఎంపిక కావడం ములకలపల్లి గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. నూతన కమిటీ నాయకత్వంలో మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గౌరవ అధ్యక్షులు పోలోజ్ దక్షిణ చారి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారానికి, ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరాచారి, పాండ్ర చారి, అనంత చారి, బిక్షమాచారి, ఆచారి, పగిళ్ల భాస్కర్, భీమనపల్లి ఆంజనేయులు, మండలి భూషయ్య, భూపాల్, రాజు, పోలోని యాదాద్రి, జాల యాదాద్రి, పొగాకు అనూష్ రాజు, భీమనపల్లి లచ్చయ్య తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల.

**రామసముద్రం, ఆగస్టు 23 మనసాక్షి**




అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విజయవాడ వారి సర్క్యులర్ నెం. 25/సెక్షన్ బి 2/2026, ఈనెల 12 వతేదీ ప్రకారం రామసముద్రం మండలంలోని 19 గ్రామ పంచాయతీల ముసాయిదా పోలింగ్ కేంద్రముల జాబితాను ఆదివారం ప్రచురించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ తెలిపారు. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు, 192 వార్డులు, 192 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ నందు ప్రజల సందర్శనార్థం ఉంచినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ లతీఫ్ ఖాన్.

## వర్షం కురవాలని వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం, ఆగస్టు 23 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వర్షం కురవాలని కోరుతూ రైతులు, గ్రామస్తులు వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో గత కొద్ది నెలలు,రోజులుగా వర్షాలు లేక ంటలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటిపోయాయని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య తీవ్రమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గడ్డ, సీతరగానిపల్లె గ్రామ సమీపంలో లోని అగ్రహారం చెరువు వద్ద ప్రత్యేక పూజలు, హరికథ చేసి వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థించారు. గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గడ్డ రామిరెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఉద్యమకారుడికి ప్రజాపాలనలో న్యాయం

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**మేడ్చల్ మల్కాజిగిరి ఆగుష్టు 23 మన సాక్షి**



ప్రజాపాలనలోనే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఉద్యమ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ ఏ కే మురుగేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయినగర్ చౌరస్తా నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు భారీ ర్యాలీగా మల్కాజిగిరి చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ ఏ కే మురుగేష్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, టి ఎన్ కృష్ణ గౌడ్, జాగ్ మహేష్ గౌడ్, ఎల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,యోగేందర్, ఆకుల శ్రీనివాస్, ఈశ్వర్ తో పాటు కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. సుమారు 2000 మంది ఆటో యూనియన్, డి సి ఎం యుమినియన్ సభ్యులు పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు జాయినింగ్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తనతో కలిసి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరూ తనకు గుర్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గతంలో కంటే మరింత కష్టపడి పనిచేసి మల్కాజిగిరి లోని 16 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు, సంక్షేమం లభించలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించామని, కొత్త పెన్షన్లు కూడా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించే విషయంపై సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి హామీ తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అబ్జర్వర్ సమీర్ కౌశల్, మాజీ కార్పొరేటర్లు వై ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, మల్కాజిగిరి ఇంచార్జీ లక్ష్మీ కాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీను, గుండా నిరంజన్, జీఎన్వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, యూసుఫ్ భాయ్, వైనాల ప్రవీణ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, రామచందర్, బాబు, సత్యనారాయణ, ఆశా, ఇందిర ప్రియదర్శిని, రోజా రమణి, ప్రభా, సుమలత, పుష్పలత, శారద, కనక లక్ష్మీ, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ జీవితం కత్తిమీద సాము లాంటిది: నిసార్ అహ్మద్

**మదనపల్లి ఆగస్టు 23 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని శ్రీకృష్ణ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభకు మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధుల పనితీరును ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టులు కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, ప్రజా సమస్యలను ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, ఆరోగ్య సదుపాయాలు, గృహ వసతి తదితర అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విలేకరులకు శాశ్వత ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఇంటి పట్టాలు కూడా ఇస్తామని ఆయన అన్నారు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా రంగం అనేక ఒత్తిళ్లు ఎదుర్కొంటోందని, జర్నలిస్టుల జీవితానికి తగిన భద్రత లేదని ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు పనిచేయాలని, ప్రజల పక్షాన నిలిచి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిజం యొక్క ప్రధాన లక్ష్యమని అందరూ గుర్తించాలని అన్నారు.

అన్నమయ్య జిల్లా మహాసభను విజయవంతంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అన్నమయ్య జిల్లా శాఖ ప్రతినిధులను వై ఎస్ ఆర్ సి పి నాయకులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి, యూనస్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, యాసీన్, ముజీబ్, సాధిక్ , షేక్ జబి జర్నలిస్టు సంఘాల నాయకులు, జిల్లా ప్రతినిధులు, వివిధ మీడియా సంస్థలకు చెందిన పాత్రికేయులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి



**మేడ్చల్ మల్కాజిగిరి ఆగుష్టు 23 మన సాక్షి**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహ స్వామి నగర్ లో ఆదివారం బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేపిసి వెంకన్న, రాముయాదవ్, చిన్న యాదవ్, బైరు అనిల్ కుమార్, నర్సింగ్, మర్రి శ్రీనివాస్, శెంకర్, లక్ష్మణ్ యాదవ్, చిట్టి బాబు, మల్లేష్, రాజా, గణేష్ నాయక్, హబీబ్, బాను, విజయ్, సుధాకర్, లక్ష్మణ్ చారి, శ్రీనివాస్ కపూర్, సురేష్, దత్తు, సిద్దులు, మహిళా నాయకురాలు అనిత, లక్ష్మీ, లలితా, సుమతి, మౌనికా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో ఘనంగా శ్రావణమాస బోనాలు

**పటాన్చెరు, ఆగష్టు 23/(మనసాక్షి) :**





సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ కౌన్సిలర్స్ ఎర్రోళ్ల అశోక్, పోతారం సతీష్ ముదిరాజ్, కుమ్మరి కృష్ణ,కొ ఆప్షన్ సభ్యులు రవీందర్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ

**వేములవాడ, ఆగష్టు 23: మన సాక్షి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం సుమారు 6 గంటల వరకు మొత్తం 40,975 మంది భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన వివిధ సేవల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం దర్శించుకున్న భక్తులు 40,975 మంది. కోడె కట్టుట 2,458, అభిషేకం 120, అన్నపూజ 37, శివ కళ్యాణం 41, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం 8, అతి శీఘ్ర దర్శనం 509, వేద ఆశీర్వచనం 5 ఈ సేవా వివరాలను ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# వైభవంగా ధ్వజారోహణం



**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగష్టు 23: మన సాక్షి**

ఆనంద్‌బాగ్ ఎక్స్ రోడ్‌లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు, అర్చకులు డాక్టర్ తులసి వెంకట రమణ చార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, యాగశాల ప్రవేశం, వేద పురాణ స్తోత్ర, ప్రబంధ పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజతోరణం, ధ్వజకుంభారాధన, మూర్తి కుంభారాధనలు, గరుడ హోమం వంటి వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, బలిహరణం, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, బ్రహ్మోత్సవ యజ్ఞం, బేరి పూజ, పాదచరణం, బలిహరణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

**నేడే శ్రీనివాసుడి కళ్యాణం**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాస కల్యాణోత్సవం నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హనుమంత సేవరథోత్సవం జరగనుంది. కావున పెద్ద ఎత్తున భక్తులు పాల్గొవాలని ఆలయ అధికారి ఈఓ కోరారు.

# సమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర అద్వితీయం

## మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె ఆగస్టు 23 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా సమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర అద్వితీయమని మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి పట్టణం,మార్వారి వీధి,శీనా టీ స్టాల్ ఎదురుగా,మదనపల్లి ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి వైకాపా శ్రేణులతో కలిసి నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల కృషి ఎంతో ఉందన్నారు.కుటుంబ శ్రేయస్సు కన్నా సమాజ శ్రేయస్సే అధిక ప్రాధాన్యతనిస్తూ నిస్వార్థమైన సేవలు అందించడంలో వారు ఎప్పుడూ ముందుంటారన్నారు.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణానికి స్థలం,పాత్రికేయులకు స్థలాలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.వారి సమస్యలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.మదనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా మేధావుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రఘునాథ్ రెడ్డి,కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,జింకా వెంకట చలపతి,రఫీక్ అహ్మద్,హేమంత్ కుమార్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,బొమ్మిశెట్టి మధు,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముందస్తు చర్యలు

**గరిడేపల్లి ఆగస్టు 23 మన సాక్షి**



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో వానాకాలంలో దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వెలిదండ గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగాని సాంబయ్య మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి ప్రాంతంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన అన్ని చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

# టంగుటూరి ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శం కావాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లి, ఆగస్టు 23 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అడుగుజాడలు అందరికీ ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు154 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్యాగధనుడు ఆంధ్రకేసరి జీవితం యువతకు ఆదర్శం మని వీరు స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో... తన చొక్కా చించి ధైర్యంగా రొమ్ము చూపించి ధైర్యముంటే కాల్చమని బ్రిటిష్ పోలీసులకు సవాలు చేసిన ధీశాలి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజాసేవలో తన జీవితాన్ని దార పోసిన మహనీయుడని అన్నారు.ఒక మారుమూల గ్రామం నుండి చదువుకొనిహన్యాయవాది వృత్తి చేపట్టి, అనంతరం స్వరాజ్యం అనే దినపత్రిక తెలుగు తమిళ సంచికలలోహాప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకుహా కృషిచేసి, మద్రాసులో సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకి గుండుకు తన గుండెను ఎదురొడ్డి స్వేచ్ఛా స్వతంత్రాల కోసం గర్జించి, జగతిని జాగృతం చేసి యువతలో స్వాతంత్ర ఉద్యమకాంక్షను రగిలించిన త్యాగధనులు ఆంధ్ర కేసరి అనేబిరుదునిచ్చి గౌరవించిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జయంతి జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఆయన అడుగుజాడలే ఆదర్శంగా ప్రతి ఒక్కరూ దేశభక్తి, క్రమశిక్షణతో మెలిగి మంచి పౌరులుగా రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డి.ఆర్.ఓ వెంకటేశు,హౌసింగ్ పిడి రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రావణి,మదనపల్లి ఎం.ఆర్.ఓ మాధవి, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్లు, కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..



శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.

గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

# జపనీస్ బనానా డైట్..



జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది. దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.









ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.

నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హోల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత



రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.











చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.

ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..











పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి. ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.

కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!











ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.

జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉండికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.

పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.

శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్సన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.









జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

# బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో తృప్తి డిమ్రి హొయలు

## టాక్ ఆఫ్ ది టౌన్‌గా కొత్త కలెక్షన్

పాపులర్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్‌కు యానిమల్ భామ తృప్తి డిమ్రి తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకమైన విషయం తెలిసిందే. ఈ బ్రాండ్ రీసెంట్‌గా ఇప్పుడు ఇండియాలో సరికొత్త ఐకానిక్ సెక్సీ కలెక్షన్స్‌ను లాంచ్ చేసి నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ కోసం బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరిసింది తృప్తి డిమ్రి. బ్లాక్ స్టైలిష్ కాస్ట్యూమ్స్‌లో డైమండ్ జ్యువెలరీ, సాఫ్ట్ వేవ్స్, రేడియేటింగ్ బోల్డ్ అవతార్‌లో గ్లామరస్‌గా కనిపిస్తూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఢిల్లీలోని ఆంబియెన్స్ మాల్స్



విక్టోరియా సీక్రెట్ వద్ద కొత్త కలెక్షన్ లాంచ్ చేశారు. సెక్సీ కలెక్షన్లు ఎప్పుడూ కూడా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం వ్యక్తీకరణను మరింత పెంపొందించే విధంగా చేస్తాయని తృప్తి డిమ్రి చెప్పుకొచ్చింది. తృప్తి డిమ్రి ఈ ఏడాది ఓ రోమియో, మా బెహన్ సినిమాల్లో మెరిసింది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

## బాక్సాఫీస్ వద్ద ఢీలా ఓటీటీలో లక్

### పరీక్షించుకోనున్న అలియాభట్ అల్ఫా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది అలియా భట్. ఈ భామ నటించిన తొలి ఫీ మేల్ ఓరియెంటెడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ అల్ఫా . యశ్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్‌లో తెరకెక్కిన ఈ చిత్రాన్ని శివ్ రావైల్ డైరెక్ట్ చేశాడు. యశ్ రాజ్ ఫిలింస్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థలో వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచింది. కాగా ఇక ఓటీటీలో తన లక్‌ను ప‌రీక్షించుకునేందుకు రెడీ అయింది. అల్ఫా ఆగస్టు 28 నుంచి పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతానికి ఒరిజినల్ హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ కానున్నట్టు తెలుస్తుండగా.. డబ్‌డ్ వెర్షన్లకు సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది. శార్వరి మరో లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీలో అనే కామియో రోల్‌లో హృతిక్ రోషన్ కబీర్ నటించాడు. బాబీ డియోలక్ష, అనిల్ కపూర్ ఇతక




కీలక పాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయిన అల్ఫా మరి ఓటీటీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగామారింది.

## భర్త చనిపోతే బొట్టు గాజులు ఎందుకు తీసేయాలి

### అనసూయ ప్రశ్నలపై నెట్టింట హాట్ డిబేట్

సినీనటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. నెట్టింట తనపై వచ్చే విమర్శలు, ట్రోలింగ్‌కు తరచూ దీటుగా స్పందించే అనసూయ.. తాజాగా భారతీయ సంప్రదాయాలు, మహిళల అలంకరణలు, వితంతువులు పాటించే ఆచారాలపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి. తన తల్లి వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చెబుతూ అనసూయ పంచుకున్న భావోద్వేగ వీడియో ఒకవైపు పలువురిని ఆలోచింపజేస్తుండగా.. మరోవైపు ఆమె వ్యాఖ్యలపై విమర్శలు, ట్రోలింగ్ కూడా కొనసాగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో అనసూయ తన తల్లి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. గతంలో తన తల్లి కళ్లకు కాటుక పెట్టుకుని, నుదుట బొట్టు ధరించి, తలలో పూలు పెట్టుకుని ఎంతో నిండుగా, అందంగా కనిపించేదని గుర్తుచేసుకున్నారుఅయితే మూడేళ్ల క్రితం తన తండ్రి మరణించిన తర్వాత తల్లి ఈ అలంకరణలన్నింటికీ దూరమవడం తనను ఎంతగానో బాధించిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి అమ్మ, అమ్మమ్మలు ఆడపిల్లలకు గాజులు, గజ్జెలు, కాటుక, గోరింటాకు వంటి అలంకరణలను పరిచయం చేస్తారని అనసూయ అన్నారు. అలాంటి అలంకరణలను ఒక మహిళ వ్యక్తిత్వం, ఇష్టం కంటే ఆమె వైవాహిక జీవితంతో ఎందుకు ముడ



పెడతారని ప్రశ్నించారు. మహిళలు ఇష్ట పడే కట్టు, బొట్టు, గాజులు, పూలు వంటి అలంకరణలను భర్త జీవించి ఉన్నాడా లేదా అనే అంశంతో ఎందుకు అనుసంధానిస్తారని అనసూయ తన వీడియోలో ప్రశ్నించారు. పుట్టుకతోనే మహిళలకు అలవాటైన కొన్ని అలంకరణలను పెళ్లి తర్వాత సంప్రదాయాల పేరుతో భర్తకు ముడిపెట్టడం, భర్త మరణించిన తర్వాత వాటిని దూరం చేయడం తనకు బాధ కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డా రు.ఒక వేళ జీవితంలో అలాంటి అలంకరణలను తీసేయాల్సిన పరిస్థి తి వస్తే.. భర్త మరణంతోనే ఎందుకు ఆ నిర్ణయం ఉండాలని, ఆ సంప్రదాయాల వెను క ఉన్న కారణాలపై చర్చ జరగాల్సిన అవస రం ఉందనే కోణంలో అనసూయ తన భావా లను వ్యక్తం చేశారు. అయితే అనసూయ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నా భిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె ప్రశ్నల్లో ఆలోచించాల్సిన అంశం ఉందని మద్దతు ఇస్తుండగా.. మరికొందరు మాత్రం ఆమెను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా భర్త బతికున్నప్పటికీ బొట్టు లేకుండా కనిపించే అనసూయ.. ఇప్పుడు బొట్టు, గాజుల గురించి ప్రశ్నించడం ఎంత వరకు సమంజసం అంటూ కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఆమె షేర్ చేసిన వీడియోలో కూడా నుదుట బొట్టు లేకపోవడాన్ని ఎత్తిచూ పుతూ కామెంట్లు చేస్తున్నారు.

## బర్త్‌డే స్పెషల్ తేజా సజ్జా జాంబీ రెడ్డి 2

### అనౌన్స్‌మెంట్ వచ్చేసింది




యువ హీరో తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ క్రేజీ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2: నెక్స్ లెవెల్' టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో విడుదలైంది. మొదటి సినిమాతో తెలుగు తెరపై జాంబీ జోనర్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, ఇప్పుడు ఈ సీక్వెల్‌ను మరింత పెద్ద స్థాయిలో తీసుకువస్తున్నారు. కేవలం తెలుగుకే పరిమితం కాకుండా, ఈసారి పాన్ ఇండియా స్థాయిలో భారీ మల్టీలింగ్వల్ ప్రాజెక్ట్‌గా 2027లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాతలు టి.జి. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మొదటి భాగానికి దర్శకత్వం వహించిన ప్రశాంత్ వర్మ ఈసారి కథను అందిస్తుండగా, 'ది ఫ్యామిలీ మ్యాన్', 'రాణా నాయుడు' వంటి వెబ్ సిరీస్‌లతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న సుపర్ణ్ వర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో తేజా సజ్జాతో పాటు కన్నడ స్టార్ ఉపేంద్ర ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ బ్యూటీ షనయా కపూర్ ఈ సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఈ సినిమా "బిగ్గర్, బ్యాడర్ ఉ బ్లడీర్"గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.మొదటి భాగానికి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన గౌర హరి ఈ సీక్వెల్‌కు కూడా సంగీతం అందిస్తున్నారు. హుస్సేన్ దలాల్, ప్రశాంత్ వర్మ, సుపర్ణ్ వర్మ సంయుక్తంగా ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. "డెడ్ ఆర్ అలైవ్" అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా అనౌన్స్మెంట్ వీడియో ప్రస్తుతం వైరల్ అవు తోంది.

## ఎక్స్‌ప్రెస్ హరి పెళ్లి చేసుకోబోతున్నాడా

### శ్రీముఖి బిగ్ సర్ప్రైజ్‌తో వైరల్ అవుతున్న ప్రోమో



బుల్లితెరపై తనదైన కామెడీ టైమింగ్, పంచులు, ప్రాసలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కమెడియన్ ఎక్స్‌ప్రెస్ హరి గురించి ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. త్వరలోనే హరి పెళ్లి చేసుకోబోతున్నాడా ఆయన జీవితంలో కొత్త అధ్యాయం మొదలు కాబోతుందా అనే ప్రశ్నలు నెటిజన్లలో ఆసక్తిని పెంచుతున్నా యి. ఎక్స్‌ప్రెస్ హరి తొలుత 'పటాస్' కార్యక్రమం ద్వారా స్టాండప్ కమెడియన్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత 'జబర్దస్త్' కామెడీ షోలోకి వచ్చి తనదైన కామెడీ పంచులతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. కేవలం కమెడియన్‌గానే కాకుండా నటుడిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. హరిలో మరో టాలెంట్ కూడా ఉంది. ఆయన మంచి రచయిత కూడా. ప్రస్తుతం నటుడిగా కొనసాగుతూనే పలు టీవీ కార్యక్రమాలకు స్క్రిప్టులు, డైలాగ్స్ అందిస్తూ బిజీగా ఉన్నారు.ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ హరి రచయితగా, కమెడియన్‌గా పనిచేస్తున్న 'ఆదివారం విత్ స్టార్ మా పరివారం' కార్యక్రమం 200 ఎపిసోడ్ల మైలురాయిని చేరుకుంది. ఈ ప్రత్యేక ఎపిసోడ్‌ను మరింత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా విడుదల చేసిన ప్రోమో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా ఈ ప్రోమోలో యాంకర్ శ్రీముఖి చేసిన ఓ ప్రకటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రోమోలో శ్రీముఖి ఓ బిగ్ సర్ప్రైజ్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. ఎక్స్‌ప్రెస్ హరి త్వరలోనే ఇండస్ట్రీకి చెందిన ఓ అమ్మాయిని పెళ్లి చేసుకోబోతున్నాడని ఆమె చెప్పడం కనిపించింది. అంతేకాదు.. ఆ తర్వాత పల్లకిలో ఓ యువతిని పెళ్లికూతురిలా తీసుకురావడం, ఆమె ముఖానికి ముసుగు ఉండటం, ఆమెను చూసి ఎక్స్‌ప్రెస్ హరి సిగ్గుపడుతున్నట్లుగా చూపించడం ఆసక్తిని మరింత పెంచింది.

## భన్సాలీ మైథలాజికల్ మూవీలో కరీనా ధనుష్ క్లారిటీ ఇచ్చిన దర్శకుడు

సంచలన దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్, టాలెంటెడ్ హీరో ధనుష్ ప్రధాన పాత్రల్లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ప్రముఖ దర్శకుడు పి.ఎస్. మిత్రన్ స్పందిస్తూ ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. 'సర్దార్ 2' ప్రమోషన్స్‌లో భాగంగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, డేట్స్ సర్దుబాటు చేసే పనిలో ఉన్నామని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని ఆయన ధృవీకరించారు.

ఈ సినిమా పూర్తిగా మైథలాజికల్ నేపథ్యంలో సాగే ఓ భారీ అడ్వెంచర్ జంగిల్ డ్రామాగా



తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశకు చేరుకుందని, దీని ప్రీ-ప్రొడక్షన్ పనులు 2026 నవంబర్‌లో ప్రారంభమై, 2027 జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ సినిమాతో దర్శకుడు పి.ఎస్. మిత్రన్ హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టనున్నారు. అంతేకాకుండా, మొదటిసారి కావడం విశేషం.

## నటుడు గోవింద సంచలన నిర్ణయం తప్పుడు వార్తలు

### డీప్‌ఫేక్‌లపై రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

బాలీవుడ్ నటుడు గోవింద తన వ్యక్తిగత మరియు కుటుంబ జీవితంపై వస్తున్న తప్పుడు, వార్తలు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టిస్తున్న మార్ఫింగ్ కంటెంట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై, తన కుటుంబంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ఆయన లీగల్ నోటీసులు జారీ చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, డిజిటల్ మీడియా సంస్థలు, కంటెంట్ క్రియేటర్లు మరియు వ్యక్తులు ఎవరైనా తమ అనుమతి లేకుండా ఫోటోలు, వీడియోలు, ఆడియోలు లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను ప్రసారం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ తప్పుడు ప్రచారాల వల్ల తన పరువుకు భంగం కలిగిస్తున్నందుకు రూ. 100 కోట్ల వరకు నష్టపరిహారం కోరుతూ సివిల్ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు నోటీసులో స్పష్టం చేశారు. భారతీయ న్యాయ సంహిత, 2023 మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియా ఖాతాలు మరియు తప్పుడు ప్రచారాలకు పాల్పడేవారిపై బ్యాంక్



ఖాతాలు, ఆస్తుల క్రయవిక్రయాలు, పాస్‌పోర్ట్‌లపై కూడా ఆంక్షలు కోరే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇటీవల గోవింద సతీమణి సునీత అహుజా బాంద్రా ఫ్యామిలీ కోర్టులో దాఖలు చేసిన తన డైవర్స్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత వారి వివాహ జీవితంపై సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు వ్యాపించడం వంటి పరిణామాల నేపథ్యంలో గోవింద ఈ లీగల్ అడుగు ముందుకు వేశారు. సునీత మరియు గోవిందల మధ్య ఎలాంటి విడాకులు లేవని, వారు కలిసి ఉన్నారని మేనేజర్ స్పష్టం చేసినప్పటికీ, కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన లీగల్ టీమ్ పేర్కొంది.

## టాలీవుడ్‌లో మరోసారి థియేటర్ల వార్ టాక్సిక్

### ఎంట్రీతో ఇబ్బందుల్లో తెలుగు సినిమాలు

తెలుగు చిత్ర పరిశ్రమలో థియేటర్ల కేటాయింపుల వివాదం మరోసారి తీవ్రరూపం దాల్చింది. బాక్సాఫీస్ వద్ద స్ట్రైట్ తెలుగు మరియు డబ్బింగ్ చిత్రాలు ప్రదర్శితమవుతున్న వేళ, పాన్-ఇండియా స్థాయిలో రాబోతున్న భారీ బడ్జెట్ డబ్బింగ్ సినిమా 'టాక్సిక్' (ఁశీఇఅ౬) ఎంట్రీతో సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. రాకింగ్ స్టార్ యష్ హీరోగా గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉండటంతో, ఎగ్జిబిటర్లు ఈ సినిమాకు అత్యధిక సంఖ్యలో స్క్రీన్లను కేటాయించేందుకు పోటీ పడుతున్నారు.ఇటు టాలీవుడ్‌లో సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్', అలాగే రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రాలు పాజిటివ్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నాయి. ఇలాంటి తరుణంలో 'టాక్సిక్' లాంటి భారీ క్రేజ్ ఉన్న పాన్-ఇండియా చిత్రం ఎంట్రీ ఇస్తుండటంతో థియే టర్ల పోరు నైజాంతో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మళ్లీ మొదలైంది. ముఖ్యంగా నైజాం ప్రాంతంలో స్క్రీన్ల సర్దుబాటు నిర్మాత లు మరియు డిస్ట్రిబ్యూటర్లకు తలనొప్పిగా మారింది.

## ఓటీటీలో దూసుకుపోతున్న చెన్నై లవ్ స్టోరీ

### ఫస్ట్ హాఫ్‌కు ఫిదా సెకండాఫ్‌పై భిన్నాభిప్రాయాలు




టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన రొమాంటిక్ డ్రామా 'చెన్నై లవ్ స్టోరీ' ప్రస్తుతం ఓటీటీలో మంచి సందడి చేస్తోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీ ద్వారా సినిమాను చూసేందుకు ఆసక్తి చూపుతుండటంతో ఈ మూవీకి కొత్త ఆడియన్స్ లభిస్తున్నట్లు తెలుస్తోంది.శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి ఓటీటీలో మంచి స్పందన వస్తుండగా.. సినిమా కథనం విషయంలో మాత్రం ప్రేక్షకుల అభిప్రాయాలు రెండు విధాలుగా ఉన్నాయి. ముఖ్యంగా ఫస్ట్ హాఫ్‌ను మెచ్చుకుంటున్న ప్రేక్షకులు.. సెకండాఫ్ విషయంలో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలే సోనీ లివ్లో స్ట్రీమింగ్‌కు వచ్చిన 'చెన్నై లవ్ స్టోరీ'కి ఓటీటీ ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్లలో సినిమా చూడలేకపోయిన పలువురు ఇప్పుడు డిజిటల్ రిలీజ్‌తో మూవీని చూస్తున్నారు. థియేట్రికల్ రన్‌లో సినిమాకు వచ్చిన స్పందనతో పోలిస్తే ఓటీటీలో కొత్తగా సినిమాను చూస్తున్న ప్రేక్షకుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో 'చెన్నై లవ్ స్టోరీ' మరోసారి సోషల్ మీడియాలో చర్చకు వస్తోంది. సినిమా ఫస్ట్ హాఫ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. హీరో, హీరోయిన్ మధ్య సాగే ప్రేమకథ, ఎమోషనల్ సన్నివేశాలు, కథనంలో వచ్చే కొన్ని ఆసక్తికరమైన మలుపులు ప్రేక్షకులను ఎంగేజ్ చేశాయని అంటున్నారు.ముఖ్యంగా కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రేమకథలోని భావోద్వేగాలను ఇద్దరూ బాగా పండించారని ఓటీటీ ప్రేక్షకులు కామెంట్లు చేస్తున్నారు. సినిమాకు మరో ప్రధాన ప్లస్ పాయింట్‌గా మణిశర్మ సంగీతం నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. కథలోని ఎమోషనల్ సన్నివేశాలకు ఆయన అందించిన సంగీతం మంచి అనుభూతిని కలిగించిందనే ప్రశంసలు వస్తున్నాయి. ముఖ్యంగా రొమాంటిక్, ఎమోషనల్ సన్నివేశాల్లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు మరింత బలాన్ని ఇచ్చిందని పలువురుఅభిప్రాయపడుతున్నారు. అయితే సినిమా ఇంటర్వెల్ తర్వాత కథనం విషయంలో ప్రేక్షకుల అభిప్రాయాలు మారుతున్నాయి. ఫస్ట్ హాఫ్‌లో ఉన్న వేగం, ఆసక్తి సెకండాఫ్‌లో కొనసాగలేదని కొంతమంది ఓటీటీ ప్రేక్షకులు అంటున్నారు.కథనం కొంత నెమ్మదించడం, కొన్ని సన్నివేశాలు ఆశించిన స్థాయిలో కనెక్ట్ కాకపోవడం వల్ల సెకండాఫ్‌పై తమకు పూర్తిగా సంతృప్తి కలగలేదని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం సెకండాఫ్‌లోని ఎమోషనల్ కంటెంట్‌ను అర్థం చేసుకుంటే సినిమా బాగానే అనిపిస్తుందని చెబుతున్నారు. దీంతో సెకండాఫ్ విషయంలో ప్రేక్షకుల మధ్య భిన్నాభిప్రాయాలు కనిపిస్తున్నాయి. సెకండాఫ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ 'చెన్నై లవ్ స్టోరీ' మాత్రం ఓటీటీలో చర్చను కొనసాగిస్తోంది. ముఖ్యంగా థియేటర్లలోమరోసారి ఆదరణ లభిస్తోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.